

పరిగి, మార్చి 27: పరిగి మండలం సయ్యద్‌పల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం ప్రథమ వార్షిక ఉత్సవాల సందర్భంగా గురువారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకట్‌రామ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

శివాలయ బావిని పునరుద్ధరించాలి

బావిని పరిశీలిస్తున్న మాజీ కౌన్సిరల్ మధుసూదన్‌రావు యాదవ్

కొడంగల్, మార్చి 27 : పట్టణంలోని గాడిబావి శివాలయ బావిని పునరుద్ధరించి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని మాజీ కౌన్సిలర్ మధుసూధన్‌రావు యాదవ్ కోరారు. చాణుక్యుల కాలంలో శివాలయాన్ని నిర్మించినట్లు ఆలయ ద్వారంపై లిపి చెక్కబడిందన్నారు. అప్పట్లో శివాలయానికి సంబంధించిన పూజారులు ఈ నీటితో శివుడికి అభిషేకం వంటి వాటిని నిర్వ హించే వారని, బావిలో సేద తీరే విధంగా చుట్టూ గదుల మాదిరిగా ఏర్పాటై ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ఇటువంటిదే గత సంవత్సరం హైదరాబాద్‌లోని బన్సీలాల్ పేటలో బయట పడటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఆ బావిని పునరుద్ధరించి పర్యాటక కేంద్రగా తీర్చిదిద్దినట్లు గుర్తు చేశారు. అదే తరహాలో ఉన్న గాడిబావి శివాలయ బావిని కూడా పునరుద్ధరించి పర్యాటక కేంద్రంగా మార్చాలని కోరారు. అదేవిధంగా శివాలయాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

టైలరింగ్‌తో మహిళ లకు ఆర్థిక చేయూత

టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సమైక్య అధ్యక్షురాలు నిర్మల

బంట్వారం/కోట్‌పల్లి, మార్చి27: మహిళలు టైలరింగ్ శిక్షణతో ఆర్థిక చేయూతను సాధించ వచ్చని ఎస్‌బీఐ చిలుకూరు శిక్షణా కేంద్రం ట్రైనింగ్ డైరెక్టర్ రమేశ్ పేర్కొన్నారు. గురువారం కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ రైతు వేదికలో మహిళా సంఘాల సభ్యులకు టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు కేవలం పొదుపు చేయడంతో సరిపోదని, మరింత ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. ఏపీఎం శివయ్య మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులు గానీ, ఇతర యువతులు ఎవరైనా శిక్షణ తీసుకుని మంచి ఉపాధిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమైక్య అధ్యక్షురాలు నిర్మల, కార్యదర్శి శశికళ, టీజీబీ నరేందర్, సీసీలు గణేశ్, మల్లయ్య, గోపాల్, జ్యోతి, నర్సింహులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కొడంగల్ బస్టాండ్‌లో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

కొడంగల్ బస్టాండ్‌లో ఆర్వో ప్లాంట్ ప్రారంభిస్తున్న ఆర్టీసీ అధికారులు

కొడంగల్, మార్చి 27: కొడంగల్ బస్టాండ్‌లో ప్రయాణికులకు దాహాన్ని తీర్చేందుకు గురు వారం ఆర్వో ప్లాంట్‌ను తాండూరు డిపో మేనేజర్ సురేశ్‌కుమార్, కంట్రోలర్ పీఎన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రయా ణికులకు సురక్షితమైన చల్లటి తాగునీటిని అందించేందుకు గాను దీనిని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కంట్రోలర్ రాములు పాల్గొన్నారు.

తైబజార్‌కు వేలం పాట



కిన్నెర కిష్టయ్యకు అనుమతి పత్రాన్ని అందజేస్తున్న మార్కెట్ కమిటీచైర్మన్ అంజనేయులు

కులకచర్ల, మార్చి 27: మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో గురువారం తైబజా ర్‌కు వేలం పాట నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన కిన్నెల కిష్టయ్య రూ. 165000లు వేలాన్ని దక్కించుకున్నారు. మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ అంజనేయులు కిన్నెర కిష్టయ్యకు వేలం అనుమతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

నాగసముందర్ గ్రామంలో..

ధారూరు: మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ప్రతి వారం నిర్వహించే వారంతపు సంతకు వేలం పాట నిర్వహించినట్లు నాగసముందర్ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. వేలం పాటలో గ్రామానికి చెందిన కావలి రాములు రూ.68వేలుకు దక్కించుకు న్నారు. కార్యక్రమంలో గ్రామ ముఖ్యనాయకులు నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరికరాలు విరాళ ం

ధారూరు,మార్చి 27 : మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి హైదరాబాద్ నగరానికి చెందిన యునై టెడ్ వే వాకి ఆధ్వర్యంలో రూ.2.50లక్షలు విలువగల కుర్చీలు, మినరల్ వాటర్ సోలార్ సిస్టం తదితర పరికరాలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మాధవి,విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ప్రభులింగం, నాయ కులు లాల్‌మహమ్మద్, అఖిల్, యునైటెడ్‌వే సంస్థ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

నాడు ఆదర్శం..నేడు సమస్యల వలయం

ఖాజాఅహ్మద్‌పల్లిలో పడకేసిన పారిశుధ్యం.. ఇండ్ల మధ్యనే చెత్తా చెదారం..

కొడంగల్, మార్చి 27: బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో కళకళలాడేవని, ఎన్నికల తరువాత సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన నాటి నుంచి గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో చెత్తను సేకరించేం దుకు ప్రతి రోజు ఉదయం ఇండ్ల ముందుకు గ్రామ పంచాయతీల ట్రాక్టర్, రిక్షాలు అందుబాలో ఉండేవని తెలిపారు. చెత్తను సేకరించి ఊరిబయట ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌లో చెత్తను వేయడం వల్ల గ్రామాల్లో ఎక్కడ కూడా అపరిశుభ్రత కనిపించేదికాదని పేర్కొంటు న్నారు. ప్రతి రోజు చెత్తను సేకరించడం వల్ల గ్రామస్తులు చెత్తను బయట వేయకుడా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డబ్బాలో వేసుకోవడం నేర్చుకున్నారు. కానీ సర్పంచ్‌ల పదవీ కాలం ముసిన తరువాత గ్రామాల పరిస్థితులు చాలా దయనీయంగా మారినట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఖాజాఅహ్మద్ పల్లిలో మొత్తంగా 512మంది ఓటర్లు, దాదాపు 200ల నివాస గృహాలు ఉన్నా యి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, నీటి ట్యాంకర్, డంపింగ్ యార్డ్, కంపోస్టు షెడ్ వంటి వాటిని ఏర్పాటు చేశారు. ప్రతి రోజు గ్రామంలోని వీధుల్లో ట్రాక్టర్ తిరుగుతూ చెత్తను సేకరించి డింపింగ్ యార్డుకు తరలించేవారు. దాంతో గ్రామంలోని వీధుల్లో ఎక్కడ కూడా చెత్త చెదారం కుప్పలు, పెంటకుప్పలు వంటివి పూర్తిగా కనిపించకుండా పోయాయి. కాగా సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి దాదాపు 16 నెలలు కావస్తున్నా నాటి నుంచి గ్రామ పరి శుభ్రతను ఎవరూ పంట్టించుకోవడం లేని గ్రామస్తులు తెలిపారు. ఎక్కడి చెత్త అక్కడే వేస్తూ.. ఇండ్ల మధ్య చెత్తకుప్పలు పెరిగిపోయాయని, రోడ్డుపై మురుగునీరు పారి నడిచే పరిస్థితి లేకుండా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో కొంత భయం ఉండటం

గ్రామ ప్రధాన వీధి రోడ్డుపై నిలిచిన మురుగు నీరు

వల్ల చెత్తను రోడ్డుపై వేసే వారు కారు. నేడు అటువంటి పరిస్థితి లేదని, ఇండ్ల మధ్యనే చెత్త పడుతుందని, ఎవరి ఇంటి ముందు వాళ్లు శుభ్రం చేసుకొంటున్నట్లు తెలిపారు. వీధుల్లోని రోడ్డులపై మాత్రం పరిస్థితి దయనీయంగా మారిందని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామంలో చెత్తను సేకరించే ట్రాక్టర్ ప్రస్తుతం చెత్త కుప్పలో మూలకు పడిపోయిందని, బాగు చేసే వారు కరువైనట్లు పేర్కొన్నారు. మళ్లీ ఆనాటి రోజులు ఎప్పుడు వస్తా యో అని ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ నీళ్లు చాలా వరకు శుద్ధి చేసి సరఫరా చేస్తున్నప్పటికీ వాటిని తాగడానికి కాకుండా వాడుకోవడానికి మాత్రమే అన్నట్లుగా మారింది. మిషన్ భగీరథ ట్యాం కును ఎప్పుడు శుభ్రం చేస్తారో.. తెలిదని, చెత్త చెదారంతోపాటు పైప్ లైన్‌లలో మురిగునీరు చేరుతుందని తెలిపారు. కాబట్టి వాటిని తాగ డానికి ఇష్టపడమని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీళ్లు స్వచ్ఛమైనవి అని తెలిసినా ట్యాంకుల పరిస్థితుల కారణంగా వాటిని తాగాలంటే భయమేస్తున్నట్లు తెలిపారు.

అపరిశుభ్రంగా మిషన్ భగీరథ ట్యాంక్

గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా కొనసాగడం వల్ల నీటి ఇబ్బందులు తెల్వడం లేదు. లేదంటే ఎండా కాలం బోర్లు ఎండిపోయి ఖాళీ బిందెలతో పొలాలకు పరుగులు పెట్టే వాళ్లం. కానీ ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఏర్పడుతుంది. మిషన్ భగీరథ నీళ్లు కొంత వరకు సరఫరా అవుతున్నా తాగడానికి కాకుండా వాడుకోవడానికి మాత్రమే పనికి వస్తున్నాయి. ఎందుకంటే మిషన్ భగీరథ నీటి సరఫరా అయ్యే ట్యాంకును ఎప్పుడు శుభ్రం చేయరు. చెత్త, చెదారంతో పాటు పైప్‌లైన్‌లలో మురికి నీరు చేరుతుంది. ప్రస్తుతం తాగునీటికి పొలాల్లోని బోర్‌ల వద్దకు వెళుతున్నాము.

-లక్ష్మి, ఖాజాఅహ్మద్‌పల్లి, కొడంగల్

చెత్తను సేకరించే ట్రాక్టర్ కనిపించడం లేదు

ఏడాదికి పైగా గ్రామంలో చెత్తను సేకరించే ట్రాక్టర్ కనిపించడం లేదు. ప్రసుత్తం చెత్తను సేకరించే ట్రాక్టర్ చెత్తకుప్పలో మూలకు పడిపోయింది. బాగు చేయించరు. చెత్తను సేకరిం చరు. దాంతో చెత్తను ఎక్కడ వేయాలో అర్థం కాక ఇండ్ల ముందే చెత్తను పడేసు కుంటున్నారు. చెత్తను సేకరించాలని అధికారులకు అడిగితే సిబ్బం దికి వేతనాలు రావడం లేదని, తద్వారా వారు పని చేయడం లేదనే సమాధానాన్ని ఇస్తున్నారు. గతంలో ఈ గ్రామం ఆదర్శంగా ఉండేదని, ఎటువంటి సమస్య లు తలెత్త కుండా అప్పటి సర్పంచ్ అన్నింటా చర్యలు తీసుకునేవారు.

-వెంకటప్ప, ఖాజాఅహ్మద్‌పల్లి, కొడంగల్

చిన్నారికి అరుదైన వ్యాధి.. ఆర్థిక సాయం కోసం వినతి

తాండూరు, మార్చి 27: యాలాల మండలం సంగెం గ్రామా నికి చెందిన శివకుమార్, భానుప్రియ దంపతుల 10 నెలల కుమారుడు వశిష్ఠ అరుదైన కాలేయ వ్యాధి (బైలేరియా అట్రే సై)తో బాధపడుతున్నాడు. వ్యాధి నుంచి బాలుడు కోలుకో వాలంటే కాలేయ మార్పిడి చేయాలని వైద్యులు నిర్ధారిం చారు. చెన్నైలోని ఆసుపత్రిలో బాలుడికి చికిత్స చేసేందుకు రూ.25 లక్షలు ఖర్చవుతాయని వైద్యులు తెలిపారు. నిరుపేద లైన తల్లిదండ్రులు పసిబిడ్డను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వరకు రూ.16 లక్షలు దాతల నుంచి వచ్చినట్లు గురు వారం పసిబాబు తల్లిదండ్రులు తెలి పారు. ఇంకా రూ.9 లక్షలు అవసరమని అందుకు తాండూరు నియోజక వర్గంతో పాటు జిల్లాలోని దాతలు తమకు సాయం చేసి తమ కొడుకు ప్రాణాలను కాపాడాలని బాధిత బాలుడి తల్లిదండ్రులు శివకుమార్, భానుప్రియ కోరారు. ఫోన్ పేనంబర్ 9030268482, బ్యాంకు అకౌంట్ నంబర్ 41701602721, ఐఎఫ్‌సీ కోడ్ SBIN0020086.

వికారాబాద్, మార్చి 27: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబే ద్కర్ విగ్రహ స్థాపన కమిటీ సభ్యులు జగదీశ్, ఆనంద్ తెలిపారు. గురువారం వికారాబాద్ ఎన్నె పల్లి నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ స్థాపనలో అంబేద్కర్ సమాధి నుంచి తెచ్చిన మటిని వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర పుణేలోని అంబేద్కర్ సమాధి నుంచి మట్టిని తెచ్చి జిల్లా కేంద్రంలో ప్రతిష్టించబోయే అంబేద్కర్ విగ్రహ స్థాపన పునాదులలో వేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, మల్లేష్ , పవన్, వెంకటరత్నం, ఆలంపల్లి సురేశ్, రవీందర్, అశోక్, నర్సింహులు, రాజు, పెద్ది అంజయ్య, రత్నం , రమేశ్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

బొంరాస్‌పేటలో పోలీస్‌లు అరెస్టు చేసిన మాజీ సర్పంచ్‌లు.

దౌల్తాబాద్‌లో..

బొంరాస్‌పేట, మార్చి27 : అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మాజీ సర్పం చ్‌లను గురువారం ఉదయం బొంరాస్‌పేట్, దుద్యాల్ మండ లాల పోలీస్‌లు ముందస్తు అరెస్టులు చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. పోలీ స్‌లతో ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని ప్రజాస్వామ్యం లో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హన్మంతు, నారాయణ, రాజూనాయక్, మల్లేశం గౌడ్ ఉన్నారు.

దౌల్తాబాద్: అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో గురువారం కొడంగల్ నియో జకవర్గం దౌల్తాబాద్ మండల్ బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ కోట్ల మహి పాల్, మాజీ సర్పంచులు శిరీషారమేశ్, బుడ్డప్ప, అశోక్, హరికృష్ణను అదుపులోకి తీసుకున్నారు.

బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి ప్రతిపక్ష గొంతు నొక్కే ప్రయత్నా లను మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారు అరోపించారు. ఈ అసమర్థ పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాపాలన లాగ కాకుండా ప్రజలను పీడించే పాలన మాదిరిగా ఉందని మాజీ జడ్పీటీసీ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడూ ప్రజల పక్షనా ఉంటామన్నారు.

మంత్రిమండలిలో 42శాతం బీసీలకు అవకాశం ఇవ్వాలి

పరిగి, మార్చి 27: తెలంగాణ మంత్రిమండలిలో బీసీలకు 7 మందికి (42శాతం) మంత్రులుగా అవకాశం కల్పించాలని టీజేఏసీ వికారా బాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ నినదిస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీలకు లోక్‌సభ, రాజ్యసభ, శాసనమండలి, శాసనసభ, మంత్రి పదవులు, నామినేటెడ్ పదవులలో, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో 42శాతం అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు అనుగుణంగా అన్ని రంగాలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ తప్పనిసరిగా అమలు చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించడం లేదని, అందువల్ల రాబోయే ఎన్నికలలో పార్టీలకతీతంగా బీసీలు ఏకమై బీసీ అభ్యర్థులకే ఓటు వేసే విధంగా ప్రజలలో చైతన్యం నిం పేందుకు ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమాల ద్వారా హక్కులు సాధించుకుందామని ఆయన సూచించారు.

నేడు ఇఫ్తార్ విందు

పరిగి, మార్చి 27: పవిత్ర రంజాన్ మాసా న్ని పురస్కరించుకొని 28వ తేదీ శుక్రవా రం సాయంత్రం పరిగి పట్టణంలోని బృం దావన్ గార్డెన్స్‌లో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ముస్లింలు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు పీఏసీఎస్ సమావేశం

బంట్వారం, మార్చి27: బంట్వారం మం డల ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం సర్వసభ్యసమావేశం శుక్రవారం ఉద యం 11 గంటలకు స్థానిక సంఘం సమా వేశ మందిరంలో నిర్వ హిస్తున్నట్లు చైర్మన్ రాంచంద్రారెడ్డి, సీఈవో బ్రహ్మం ఒక ప్రక టనలో తెలిపారు. రైతులు, సంఘం సభ్యు లు, డైరెక్టర్లు సకాలంలో హాజరు కావాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

గంజాయి తరలిస్తున్న యువకుల అరెస్టు

తాండూరు రూరల్, మార్చి 27: బైక్ పై గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసి, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. గురు వారం తాండూరు మండలం, గౌతాపూర్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో భాగం గా బైక్ పై తాం దూరు పట్టణానికి చెందిన వినోద్‌కుమార్, మహమ్మద్ వెళుతుండగా పట్టుకోగా, వారి నుంచి 160 గ్రాముల ఎం డుగంజాయి లభించినట్లు తెలిపారు. ఇద్దరిని కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

బంట్వారం, మార్చి 27: మండల పరిధి లోని రొంపల్లి గ్రామానికి చెందిన చాకలి ప్రభు కొన్నాళ్ల క్రితం తన ఫోన్ పోగొట్టు కున్నాడు. వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యా దు చేశారు. ఎస్ఐ శ్రీశైలం సీఈ ఐఆర్ పోర్టల్ ద్వారా శోధించి సెల్ ఫోన్‌ను గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. గురు వారం బాధితుడికి ఫోన్ అప్పగించారు.

సహకార సంఘంలో హౌసింగ్ రుణాలు

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్

తాండూరు రూరల్, మార్చి 27: సహకార సంఘాల ద్వారా హౌసింగ్ రుణాలు అందజే స్తామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. గురువారం తాండూరు మండలం, ఎల్మకన్నె పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ జిల్లాలో ఎల్మకన్నె పీఏసీఎస్ లాభాల్లో కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రూ.22.20 కోట్ల గోల్డ్‌లోన్ అందజేయడం రికార్డని, సంఘం రూ.1.20 కోట్ల లాభాల్లో కొనసాగుతున్నదని వివరించారు. అదేవిధంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రుణాలకు 50 శాతం వడ్డీ మాఫీ చేస్తామని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సహకార సంఘం సగం వడ్డీ చెల్లిస్తోందని, మిగితా సగం లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయదారులకు ఫ్లోట్టీ ఫాం ఇతర రుణాలు కూడా అంద జేస్తామన్నా రు. వాణిజ్య బ్యాంకుల్లో ఇచ్చే రుణాల వడ్డీ తక్కువగా ఉందని, సహకార సంఘం లో ఇచ్చే రుణాలకు వడ్డీ ఎక్కువగా ఉందని డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి సమావేశంలో తెలిపారు. పీఏసీఎస్ సీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ క్రాప్ లోన్స్, దీర్ఘకాలిక రుణాలు ఇచ్చేం దుకు సహకార సం ఘం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాఘవేందర్, నర్సింహులు, హన్మంత్ రెడ్డి, అమృతయ్యగౌడ్, పార్వతమ్మ, అనంతమ్మ, సిద్ధయ్య స్వామి, వడ్ల బిచ్చప్ప ఉన్నారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి

వ్యక్తి మృతి

దౌల్తాబాద్, మార్చి 27: ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం దౌల్తాబాద్ మం డలం కుప్పగిరి గ్రామంలో చోటు చేసు కుంది. ఎస్ఐ రవిగౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కస్తూరిపల్లి గ్రామానికి చెం దిన బుడగ జంగం గోపాల్ అనే వ్యక్తి కస్తూరిపల్లి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను తీసుకుని అదే గ్రామానికి చెందిన నంది గామ వెంకటేశ్‌ను డ్రైవర్‌గా, డప్పు కొట్టేం దుకు మీదిగేరి కాశప్పను వారి బంధువుల తో పాటు తీసుకెళ్లారు. మార్గమధ్యంలో చంద్రకల్ శివారులో ట్రాక్టర్‌ను అజాగ్ర త్తగా అతివేగంతో నడపడంతో బండరాయి పైకి ఎక్కించాడు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ ఎడమ వైపు కూర్చున్న కాశప్ప కింద పడ డంతో బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఆశమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్‌మార్టం కొరకు కొడం గల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు.

మేకల దొంగలముఠా అరెస్ట్

తాండూరు రూరల్, మార్చి 27: మేకల దొంగల ముఠాను కరణ్‌కోట పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి...తాండూరు మండలం, కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో గౌతాపూర్ గ్రామంలోని మల్లికార్జున్‌కు చెందిన మేకల మందలో నుంచి ఒడిశాకు చెందిన దొంగల ముఠా స్కార్పియోలో మార్చి 6 వతేదీన మేకలను దొంగిలిం చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అందులో భాగంగా గ్రామంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. దొంగలు స్కార్పియో కోసం తాండూరు, ధారూర్, వికారాబాద్, మన్నెగూడ, మొయినాబాద్, నర్సింగ్,లంగర్‌హౌజ్, హుమాయిన్ నగర్, మాసబ్ ట్యాంక్, పంజాగుట్ట, నాంపల్లి ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసులు గాలించారు. అంతేగాకుండా కమాండ్ కంట్రోల్‌లో సీసీ కెమెరాల ద్వారా గుర్తించి, బొరబండలో దొంగల ముఠాను పట్టుకున్నారు. ఈ దొంగతంలో మొత్తం ఐదుగురిని పోలీసులు గుర్తించారు.ఈ ముఠా బొరబండను అడ్డగా చేసుకొని కార్యకలాపాలను కొనసాగించారు. బబ్లూ, దీపు, టమ్మిమ్మి, సాజిద్, ముస్తాఫాలను పోలీసులు దొంగలుగా గుర్తించారు. అందులో నుంచి ముగ్గురిని అరెస్టు చేశారు. మరో ఇద్దరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. స్కార్పియో వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేత

దోమ,మార్చి 27 : మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల నాయకుడు సత్తయ్య ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి శ్రీవాణీకి వినతి పత్రం అందజేశారు. అలాగే బ్రాహ్మణపల్లి గ్రామంలో సీపీఎం నాయకుడు రఘురామ్ ఆధ్వర్యంలో కార్యదర్శి భీమా శంకర్‌కు వినతి పత్రం అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కొన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ నీరు అందడం లేదని తెలుపుతూ ఎస్సీకాలనీకి బోరు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, రమేశ్, వెంకటేష్, సాయి కుమార్, విజయ్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్ పాస్‌లు పంపిణీ

ధారూరు, మార్చి 27: ధారూరు మండల కేంద్రంలో దివ్యాంగులకు బస్ పాస్‌లు పంపిణీ చేసినట్లు ధారూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగంపల్లి అశోక్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చయ్యగౌడ్, బాబాఖాన్, కల్వ కిరణ్, జాకీర్, మల్లేశం, గ్రామ పంచా యతీ కార్యదర్శి అంజానాయక్, ఆర్‌టిసి సిబ్బంది కృష్ణ తదితరులు ఉన్నారు.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా నేను శ్రీ పూండ్ల వెంకురెడ్డి, తండ్రి: లేట్ చెంచురెడ్డి, నివాసం: ప్లాట్ నెంబర్ 1141/A, రోడ్ నెంబర్ 58, జూబిలీహిల్స్, హైదరాబాద్, సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, ముడిమ్యాల్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 323 మరియు 325లో గల భూమి ఎకరాలు 10-22 గుంటలను శ్రీమతి రజియా బీ, భర్త: ఇస్మాయిల్ మరియు ఆమె కుమారులు మహమ్మద్ మజార్, తండ్రి: ఇస్మాయిల్, మహమ్మద్ ఆసిఫ్, తండ్రి: ఇస్మాయిల్ మరియు కూతురు శ్రీమతి ఆరిఫ్ బేగం, భర్త: లేట్ సయ్యద్ ముఖ్తర్, అందరి నివాసం 18-13-9/23/6/D, 8-13-9/23/6/D, రాజీవ్‌గాంధీ నగర్, బండ్లగూడ, హైదరాబాద్ అను వారు నా పేరున పైన తెలిపిన భూమిని విక్రయించతలచి అమ్మకపు ఒప్పందం (అగ్రిమెంట్ ఆఫ్ సేల్) ది. 22-09-2016వ తేదీన కుదుర్చుకున్నారు. దానికి ప్రతిఫలంగా పది లక్షల రూపాయలను వారు అడ్వాన్స్‌గా తీసుకున్నారు. గడువు ముగిసిన తర్వాత కూడా వారు విక్రయ దస్తావేజును రిజిస్టర్ చేయుటకు రిజిస్ట్రార్ వారి ఆఫీస్‌కు రానందున, నేను వారిపై 9వ అదనపు జిల్లా కోర్టు, రంగారెడ్డి జిల్లాలో దావా O.S.No. 1342/2022 దాఖలు చేసినాను.

పై దావా విచారణలో ఉండగా, పైన తెలిపిన భూమిని వారు అక్రమంగా తాతా వెంకటేశ్వరరావు మరియు తాతా సుశీలకు విక్రయ